సామాన్యుడి గొంతుకగా.. సామాజిక సమర వేదికగా..
epaper.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way
సంపుటి : 02 | సంచిక : 139 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | ఆదివారం, 28 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4



## స్థానిక రిజర్వేషన్లు ఖరారు

2 లో

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వాహణలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియకు చకచకా అడుగులు వేస్తుంటే.. మరో వైపు వాటిని అడ్డుకునేందుకు అడ్డుపుల్లలు పడుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్లు ప్రకటించిన కొన్ని గంటల్లో వాయిదా వేసుకోవాలని హైకోర్టు ప్రకటన వెలువడడంతో ఇక ఎన్నికల ప్రకటన లేనట్టే అనే సంకేతాలు కనిపిస్తున్నాయి.





# ఐపాయే..!

## ఇటు రిజర్వేషన్లు.. అటు అడ్డుపుల్లలు..

- 'స్థానికం' గందరగోళం..!
- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విచారణ
- హడావుడిగా జీవో ఎందుకు..?
- అసరమైతే వాయిదా వేయండి..!
- ఇక ఎన్నికల నోటిఫికేషన్ లేనట్టేనా..?

2



4 లో

## చేర్యాల జలమయం

- మత్తడి నీటిని మళ్లింపు చేయాలంటూ రాస్తారోకో
- ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు



3 లో

## తెలంగాణ తొలి ఉద్యమ కారుడు లక్ష్మణ్ బాపూజీ

- ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్

# ఐపాయే..!

## ఇటు రిజర్వేషన్లు.. అటు అడ్డుపుల్లలు



### 'స్థానికం' గందరగోళం..!

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు విచారణ
- హడావుడిగా జీవో ఎందుకు..?
- అసరమైతే వాయిదా వేయండి..!
- ఇక ఎన్నికల నోటిఫికేషన్ లేనట్టేనా..?



**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వాహణలో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియకు చకచక అడుగులు వేస్తుంటే.. మరో వైపు వాటిని అడ్డుకునేందుకు అడ్డుపుల్లలు పడుతున్నాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్లు ప్రకటించిన కొన్ని గంటల్లో వాయిదా వేసుకోవాలని హైకోర్టు ప్రకటన వెలువడడంతో ఇక ఎన్నికల ప్రకటన లేనట్టే అనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం విడుదల చేసిన బీసీ రిజర్వేషన్ల జీవోపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'గవర్నర్ దగ్గర బీసీ బిల్లు పెండింగ్‌లో ఉండగా ప్రభుత్వం జీవో విడుదల చేసి ముందుకు పోతాం అంటే ఎలా? ఇది సరికాదు. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలి అనే నిబంధన ఉంది కదా..!' అని ప్రశ్నించింది. తదపరి విచారణకు అక్టోబర్ 8కి వాయిదా వేసింది.

### రాజ్యంగ విరుద్ధం..

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం అంటూ రెడ్డి జాగృతి మాధవరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపున సీనియర్ లాయర్లు చిక్కుడు ప్రభాకర్, మయూర్ రెడ్డి వాదనలు వినిపించగా ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి ఆన్ లైన్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ ఉన్నప్పుడు జీవో ఇవ్వడం సరికాదని, అవసరమైతే స్థానిక ఎన్నికలు వాయిదా వేసుకోండి అని వ్యాఖ్యానించింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా విచారిస్తామని స్పష్టం చేసింది. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం తరపు నిర్ణయం చెప్పాలని ఏజీని ఆదేశించిస్తూ తదుపరి విచారణ అక్టోబర్ 8కి వాయిదా వేసింది.

### డ్రా పద్ధతిలో...

జెడ్పీ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ పదవుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల కలెక్టరేట్లలో శనివారం డ్రా పద్ధతిలో రిజర్వేషన్లు ఖరారు చేశారు. ఇక ఎన్నికల నోటిఫికేషనే తరువాయి అనుకుంటున్న క్రమంలో సాయంత్రం పిడుగులాంటి వార్త వచ్చి పడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ జీవో ప్రభుత్వానికి గుది బండలా మారింది. రిజర్వేషన్ల కేటా కెయింపుపై దాఖలైన లంచ్ మోషన్ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. ఎన్నికల ప్రక్రియలో కోర్టు జోక్యం చేసుకోకూడదంటే ఎన్నికలు వాయిదా వేయాలని, హడా వుడిగా జీవో జారీ చేసి నోటిఫికేషన్ ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందంటూ ప్రశ్నించింది. ఇందుకు ప్రభుత్వం సమాధానం చెప్ప డానికి సమయం కోరడంతో విచారణను వచ్చే నెల 8 తేదీకి వాయిదా వేసింది.

### గతంలో 30 వరకే గడువు..

స్థానిక ఎన్నికలకు గతంలో కోర్టు ఈ నెల 30వరకు గడువు పెట్టిన విషయం తెలిసిందే.. పెట్టిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుండడంతో నోటిఫికేషన్ ఇవ్వాలన్న ఉద్దేశంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం జీవో జారీ చేసింది. దీంతో ఆయా జిల్లాల కలెక్టర్లు శనివారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపట్టి ప్రకటన విడుల చేశారు. దీంతో స్థానిక సమరానికి సై అంటున్న కొందరు నాయకుల్లో సంతోషం వెల్లువిరిసింది. కానీ.. సాయంత్రం హైకోర్టు ఉత్తర్వులతో ఆ సంతోషం ఎంతో సేపు నిలువకుండా పోయింది.





# స్థానిక రిజర్వేషన్లు ఖరారు

## లాటరీ ప్రక్రియ నిర్వహించిన కలెక్టర్ పింకేష్ కుమార్

**జనగామ, మన చౌరాస్తా :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణకు అధికారులు చకచకా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం జిల్లాలోని జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీల రిజర్వేషన్లను ప్రకటించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని 12 మండలాలకు లాటరీ ప్రక్రియ ద్వారా ఇన్‌చార్జి కలెక్టర్ పింకేషన్ కుమార్, రెవెన్యూ ఆదనపు కలక్టర్ బెన్ షాలోమ్ తో కలిసి వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రిజర్వేషన్లను ప్రకటించారు. మండలాలు వారీగా ముందుగా తెలియజేస్తూ ఆయా మండలాల మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టి ప్రదర్శంపజేశారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, జిల్లా అధికారి చౌడేశ్వరి, ఈడీఎం గౌతమ్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### ఆర్డీవో ఆఫీస్‌లో సర్పంచులు, ఎంపీటీసీలు

జనగామ ఆర్డీఓ కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీ రిజర్వేషన్లను లాటరీ ప్రక్రియ ద్వారా ఆర్డీఓ గోపిరామ్ ప్రకటించారు. గ్రామాలు, మండలాల వారీగా తెలియజేస్తూ మహిళ రిజర్వేషన్లను లాటరీ పద్ధతిన చేపట్టారు. ఈ ప్రక్రియలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్న వెంటనే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ ఏ.ఓ శ్రీనివాస రావు, వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వెల్‌నెస్ సెంటర్ పరిశీలన

**జనగామ, మన చౌరాస్తా :** మత్తుపదార్థాల వ్యసన నివారణ, పునరావాస కార్యక్రమాలపై అవగాహన పెంపొందించేందుకు చేపట్టిన కార్యక్రమం భాగంగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ అధ్యక్షుడు, సీనియర్ న్యాయమూర్తి విక్రమ్ శనివారం జనగామలోని మత్తు పదార్థాల విముక్తి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఉన్న రిజిస్టర్లు, సంబంధిత అధికారిక పత్రాలు, ఇతర నమోదు పుస్తకాలను పరిశీలించారు. అలాగే కేంద్రం యొక్క పనితీరు, సిబ్బంది విధి నిర్వహణ, నిత్యకార్యాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని తగ్గించేందుకు, న్యాయ సహాయం, ఎన్.జి.ఓలు, వైద్య నిపుణులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బాలకృష్ణ , డాక్టర్ లిఖితా రాణి (మానసిక నిపుణురాలు) తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ యూనియన్

# జిల్లా కమిటీ ఎన్నిక





**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపాలిటీ ఔట్ సోర్సింగ్ యూనియన్ జిల్లా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షుడిగా మల్లిగారి రాజు, అధ్యక్షులు మిద్దెపాక రాజు, ప్రధాన కార్యదర్శిగా గడిపే ప్రవీణ్, కోశాధికారిగా తిప్పారపు కళ్యాణ్, కార్యనిర్వాహణ అధ్యక్షులుగా సోమరపు రమేష్, కోలేపాక ఎల్లయ్య ఎన్నికయ్యారు. వీరితో పాటు మహిళా అధ్యక్షురాలిగా గుర్రం లక్ష్మి, సోషల్ మీడియా కన్వీనర్‌గా గుర్రపు నరేష్, ఉపాధ్యక్షులుగా వాతల యాదగిరి, మునిగే కరుణాకర్, గంధమల్ల ప్రవీణ్, పానుగంటి బాలస్వామి, సభ్యులుగా తోకల రవికుమార్, ఇరికి శివకుమార్, బొట్ల అశోక్, జాలిగం శ్రీనివాస్, చింత నాగేష్, గంధమల్ల సునీత, గంధమల్ల లక్ష్మి, పుట్టల కిష్టమ్మ, రాగల్ల దేవేంద్ర, గంధమల్ల పరుశరాములు, తాండ్ర రాములు, యాసారపు రవి, మంతపురి సుశీల, గంధమల వసంత ఎన్నికయ్యారు.

# గంజాయి కేసు నిందితుడి అరెస్ట్

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హుజురాబాద్ పరిధిలో గంజాయి కేసులో కొంతకాలంగా పోలీసులను తప్పించుకుంటూ వస్తున్న నిందితుడు తరుణ్ కిట్టును ముల్కనూర్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఎల్కతుర్తి సీఐ ఆదేశాల మేరకు శనివారం ముల్కనూర్ పోలీసుల బృందం పూర్తి నిఘా పెట్టి నిందితుడి అదుపులోకి తీసుకుంది. అనంతరం తరుణ్ కిట్టును రిమాండ్‌కు తరలించారు. ఈ ఆపరేషన్‌లో తన ప్రతిభ, కృషి కనబరిచిన కానిస్టేబుల్ నీరజ్‌ను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.



# తెలంగాణ తొలి ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

- ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్
- ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఉద్యమం కోసం మంత్రి పదవిని సైతం వదిలేసి తొలి పోరాట యోధుడిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జనగామ ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్ షాలోమ్ తో కలిసి ఆయన ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవం పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పింకేష్ కుమార్ మాట్లాడుతూ... స్వాతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయులని కీర్తించారు. కులవృత్తులను ప్రోత్సహించారని, వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు, పో.ప జిల్లా అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు ఏలే జనార్దన్, కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం నాడు మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం శనివారం నాడుఏర్పాటు చేశారు. మహిళల ఆరోగ్య సమస్యలను గుర్తించి సమయానికి చికిత్స అందించడం, వారిలో ఆరోగ్య అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్త్రీ రోగ నిపుణులు డా. మధురిమ గారు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సలహాలు ఇచ్చారు. మహిళలు తరచూ ఎదుర్కొనే స్త్రీ రోగాలు, పౌష్టికాహార లోపాలు, రక్తహీనత, స్తన, గర్భాశయ సమస్యలు వంటి అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహిస్తే ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆరోగ్యంపై అవగాహన పెంచే ఈ ప్రయత్నం మహిళల సశక్తీకరణ దిశగా ముందడుగని స్థానికులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ముల్కనూర్ పీహెచ్‌సీ వైద్యుడు డా. ప్రదీప్ రెడ్డి సిబ్బంది మల్లీశ్వరి, రత్న భారతి, జ్యోతి, కళ, వనజ, రాజు, మహేందర్, సురేందర్, శిరీష్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు గంగా, జమున, అలేఖ్య, పుల్లీ పాల్గొన్నారు.



## తెలంగాణ జాతి పితగా ప్రకటించాలి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీని రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ జాతిపితగా ప్రకటించడం ద్వారా ఆయనకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. బాపూజీ 110వ జయంతిని పురస్కరించుకుని శనివారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## బాపూజీకి నివాళులర్పించిన ఎర్రబెల్లి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** స్వాతంత్ర్య సమరయోధుడు, స్వరాష్ట్రం కోసం సర్వస్వం త్యాగం చేసిన తెలంగాణ బాపూజీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి,మంత్రి పదవిని కూడా త్యజించినత్యాగశీలని, మూడు దశల ఉద్యమాలకు ఊపిరిలూదినమహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు.






## సౌత్ జోన్ అథ్లెటిక్స్‌లో రజత పథకం

**– ప్రతిభ చాటిన కేసిరెడ్డిపల్లి విద్యార్థి**

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 23 నుంచి 25 వరకు నిర్వహించిన 36వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ లో బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామస్తుడు, ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కి చెందిన బీఏ విద్యార్థి జి.సునీల్ కుమార్ 18 ఏళ్ల షాట్పుట్ వి భాగంలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాస్ తెలిపారు. ఈ సం దర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జితేందర్ రెడ్డి, గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.కళ్యాణి, అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది విద్యార్థిని అభినందించారు.

# ఘనంగా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణ



**జనగామ, మన చౌరాస్తా :** పట్టణంలోని వీవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహా చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి పల్లా చౌడేశ్వరి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కొండా లక్ష్మణ్ బాపూజీ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యెనగందుల కృష్ణ అధ్యక్షత వహించగా చౌడేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రిగా ఉన్నప్పుడే చేనేతల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని, చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందేలా పథకాలు అమలు చేశారని తెలిపారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రెడ్డి, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ బాపూజీ స్వాతంత్ర్య పోరాటం నుంచి తొలిదశ, మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మహానుభావుడని కొడారు. 12వ వార్డు మాజీ కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు, పద్మశాలి సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజు, భారతి టీ సొసైటీ అధ్యక్షులు గుర్రం నాగరాజు, పోపా అధ్యక్షుడు దోర్నాల వెంకన్న, మాజీ కౌన్సిలర్లు మచ్చ బాల నర్సయ్య, వీవర్స్ కాలనీ ముఖ్యులు ఎనగందుల ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులు ప్రధాన కార్యదర్శి అంకం తిరుమలేశ్, ఉపాధ్యక్షులు కొండా మల్లికార్జున్ , కోశాధికారి కుందారపు బైరినాథ్, సహాయ కార్యదర్శిలు కాముని వేణు, గోపాల్, చిధురాల గణేష్, కుందారపు గణేష్, సలహాదారులు బిట్ల శంకర్, పద్మశాలి కులభాందవులు తదిరులు పాల్గొన్నారు.

## దళితులకు అవమానించడం సరికాదు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలం జంగామేనిపల్లి గ్రామంలో దుర్గామాత దర్శనానికి వెళ్లిన దళితులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. గ్రామంలోని ప్రభుత్వ స్థలంలో యాదవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని బుధవారం దళితులు దర్శించుకోవడానికి వెళ్లగా, అక్కడి యువకులు వారిని అడ్డుకొని అవమానకర వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఈ ఘటనపై తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ తీవ్రంగా స్పందించారు. “స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు గడిచినా దళితులపై అవమానాలు, కులహింసలు ఆగడం లేదు. ఆధునిక యుగంలో కూడా కులం పేరుతో ద్వేషం ప్రదర్శించడం దురదృష్టకరం. బాధ్యులపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయాలి” అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, చిట్యాల కిరణ్, దావీదు, రమేష్ పాల్గొన్నారు

# రిజర్వేషన్లు పేరుతో కుట్రలు

హుస్నాబాద్, మన చౌరాస్తా : హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయం ఎదుట నియోజకవర్గం పరిధిలోని, అన్ని మండలాల గిరిజన సంఘాలు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు తిరుపతి నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కేవలం తమ స్వార్థం కోసం రాష్ట్రంలో తమ అధికారాన్ని కాపాడుకోవడం కోసం ఒక వర్గానికి చెందిన వాళ్లకి రిజర్వేషన్ల పేరుతో సీట్లను కేటాయిస్తూ అధికారాన్ని కట్టబెట్టడానికి భారీ కుట్రను చేయడం జరిగిందన్నారు. ఇందుకోసం తెలంగాణ రాష్ట్రంలో 2024 జనాభా లెక్కల ప్రకారం ఒక బీసీ వర్గానికి 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ఉద్దేశంతో మిగతా వర్గాల వారిని కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగాన్ని, రాజ్యాంగ విలువలను పక్కనపెట్టి రిజర్వేషన్ల పేరుతో సొంత మేనిఫెస్టో తయారు చేసుకొని అక్రమ మార్గంలో అధికారాన్ని చేజిక్కించుకోవాలని సరైన పద్ధతి కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలలో ముఖ్యంగా నష్టపోతున్న వర్గం ఏదైనా ఉంది అంటే అది గిరిజనులు, లంబాడీలు అని వాపోయారు. ఇంతకుముందు లంబాడీలను, గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన ఆలోచనతో అతిపెద్ద కుట్ర చేసి గిరిజన ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ ముందుకు సాగుతుందన్నారు. అదేవిధంగా మా గిరిజనలు లంబాడీ ప్రజలకు సరైన న్యాయం జరగకుంటే స్థానిక సంస్థలను ఎన్నికలను అన్ని మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో అడ్డుకొని రాష్ట్రస్థాయిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారం నుండి తొలగించేంతవరకు పోరాడుతామన్నారు. తమ హక్కులను కొల్లగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టడమే తమ లక్ష్యమని వెల్లడించారు.






# భారీ వర్షాలకు చేర్యాల జలమయం

- **మత్తడి నీటిని మళ్లింపు చేయాలంటూ రాస్తారోకో**
- **ముంపు ప్రాంతాలను పరిశీలించిన అధికారులు**




**చేర్యాల, మన చౌరాస్తా :** వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చేర్యాల జలమయంగా మారింది. చేర్యాల గాంధీ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు ప్రధాన రహదారి చెరువును తలపించే విధంగా మారింది. వాహనాల రాకపోకకు ఇబ్బంది ఏర్పడి వాహనదారులకు సమస్యగా మారింది. ప్రధాన వీధులని కుంటలుగా మారి ఇళ్ల లోపలికి వరద ప్రవహించడం తో ప్రజలు ఇబ్బందులకు గురైనారు. పట్టణంలోని పెద్ద చెరువు, కుడి చెరువు మత్తడి పోస్తున్న క్రమంలో పెద్ద చెరువు మత్తడి పై కాలువ నిర్మాణంతో కాలువ ద్వారా వస్తున్న నీటితో పెద్ద చెరువు కట్ట కింద ఉన్న ప్రజల ఇండ్లు నీట మునిగాయి. దీంతో కట్టకింది ప్రజలు నిర్మించిన కాలువను కూల్చి వేసి గతంలో ప్రధాన రహదారి కాలువగుండా మత్తడి నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేసి ఆందోళన చేపట్టారు. గతంలో మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కబ్జా చేసిన మత్తడి స్థలాన్ని కాపాడుకునేందుకు మత్తడి వద్ద కాలువ నిర్మాణం చేపట్టి దాన్ని మధ్యలోనే వదిలి వేయడం వల్ల కాలువ ద్వారా వస్తున్న నీటితో కట్టకింది ఇండ్లన్నీ నీట మునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేర్యాల ఎమ్మార్వో దిలీప్ నాయక్, సీఐ శ్రీను పెద్ద చెరువు మత్తడి ప్రాంతం తో పాటు నిర్మించిన కాలువ, నీట మునిగిన ఇండ్లతోపాటు నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను పరిశీలించారు. మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు బాధితులకు సంఘీభావం తెలిపి ఫోన్లో కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ క్రమంలో కలెక్టర్ తాసిల్దార్ తో మాట్లాడి సంబంధిత ఇరిగేషన్ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఇరిగేషన్ డిఈతో చర్చించి నీటిని ఏ వైపు ఎలా తరలించాలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తోపాటు సీఐ శ్రీను స్పందించిన విషయంలో కాంగ్రెస్ నాయకులు ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, పశ్చిమద్ల వెంకటయ్యలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కట్టకింది బాధితులు మాట్లాడుతూ వెంటనే నీటిని గతంలో ఉన్న విధంగానే తరలించాలని మత్తడి వద్ద నిర్మించిన కాలువను మూసివేయాలని లేని పక్షంలో తామే స్వయంగా కాలువను కూల్చివేసి తమ ఇండ్లను కాపాడుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు.







# రైతుల సేవలో 'మన గ్రోమోర్'

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** రైతన్నలకు అండగా మన గ్రోమోర్ శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో 1001 స్టోర్ ప్రారంభించినట్లు జోనల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి పద్మతో కలిసి ఆయన నూతన స్టోర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అత్యుత్తమ పంట సంరక్షణ పరిష్కారాలను అందించే శతాబ్దపు వారసత్వంగా మన గ్రోమోర్ కొనసాగుతుందని ఆయన అన్నారు. ముందుగా భూసార పరీక్షలు జరిపి విత్తనాలు విత్తడం మొదలు రైతుకు వ్యవసాయ ఉపకరణాల సహకారంతో సలహాలు అందిస్తూ ఇమేజ్ రికగ్నైజేషన్ టెక్నాలజీ సహకారంతో పంటల సమయానికి అనుకూలమైన ఎరువులు అందిస్తూ పని భారం తగ్గించేలా డ్రోన్ సేవలు కూడా గ్రామీణ ప్రాంతాలకు అందించాలని లక్ష్యం కొద్దీ స్టోరుల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రైతులు తమకు అందుబాటులోకి మన గ్రోమోర్ సేవలు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ శరత్ బాబు, ఏరియా మార్కెటింగ్ మేనేజర్ నాగరాజు, స్టోర్ మేనేజర్ అక్షిత్ రెడ్డి, అకౌంట్ ఇంటు వంగ సాయి చందు తదితరులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణానికి చెందిన కాటి పుష్పకు చేర్యాల కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కును జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, మార్కెట్ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి, నాయకులు ఆడెపు చంద్రయ్య, మార్కెట్ డైరెక్టర్ పాల లక్ష్మీనారాయణ, బందెల మహిపాల్ రెడ్డి, ఎండి జోహరుద్దీన్, పోతుగంటి ప్రసాద్, భూమిని బాలరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా బతుకమ్మ సంబురాలు

**జనగామ మన చౌరాస్తా :** జనగామ కలెక్టర్ కార్యాలయం శనివారం సాయంత్రం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బందితో కలిసి ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో డీఆర్డీఏ అదనపు పీడీలు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో...

జనగామ పోలీసు శాఖ ఆధ్వర్యంలో కూడా శనివారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. పట్టణంలో డీసీపీ ఆఫీస్ ప్రాంగణం నిర్వహించిన ఈ వేడుకల్లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ రెడ్డి, మహిళా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.